
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
బుధవారం 4 జూన్ 2025





మొదటి రోజు ప్రశాంతం

టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు 81.54 శాతం హాజరు

రంగారెడ్డి అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మొదటి రోజు మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. జిల్లాలో మొత్తం 23 పరీక్ష కేంద్రాల్లో 1008 మంది పరీక్షలకు రాయాల్సి ఉండగా, 822 మంది హాజరయ్యారు. 186 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 81.54 శాతం హాజరు నమోదైంది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు కొనసాగాయి. జిల్లా మొత్తం నాలుగు రూట్లుగా విభజించి 13 పోలీస్‌స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలను భద్రపర్చారు. పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి కలెక్టర్ ఆదేశాల మేరకు డీఈవో సుశీందర్‌రావు అన్ని రకాల చర్యలు తీసుకున్నారు.

ఇందిరమ్మ ఇళ్లు పేదలకు దక్కడం లేదు
సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య 7

వ్యవసాయంలో సాంకేతికతతో స్థిరమైన ఆదాయం
ఐసీఏఆర్ ప్రాజెక్టు, సీఆర్‌డీఏ కో ఆర్డినేటర్ ఎస్‌కె.బాల్ 7

నకిలీ సర్టిఫికెట్లతో విదేశాలకు పంపుతున్న ఇద్దరి రిమాండ్
వివరాలు 7లో...



జిల్లాలోని కొందరు వైద్యులు యథేచ్ఛగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. గర్భంలో ఉన్నది ఆడా, మగ అని నిర్ధారిస్తున్నారు. ఆడపిల్ల అయితే బరువుగా భావించే వారు కొందరైతే.. వారసుడు కావాలని మరికొందరు.. అత్తింటి వేధింపుల భయంతో ఇంకొందరు కడుపులోనే పిండాన్ని చిదిమేస్తున్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట ప్రకారం నేరమని తెలిసినా కాసులకు కుక్కుర్తి పడి పసి ప్రాణాలను పిండ దశలోనే తీసేస్తున్నారు. ఇదే అసరాగా చేసుకొని కొందరు విచ్చలవిడిగా లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

కడుపులోనే చిదిమేసి!

కాసులు గుంజేస్తున్న స్కానింగ్ సెంటర్లు

విచ్చలవిడిగా లింగ నిర్ధారణ పరీక్షలు.. ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు

తగ్గుతున్న బాలికల నిష్పత్తి.. చోద్యం చూస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ



రంగారెడ్డి అర్బన్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని స్కానింగ్ సెంటర్లపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. తరచూ తనిఖీలు లేవు. నెలరోజులకోసారి నివేదికలు పంపించి చేతులు దులుపుకుంటున్నారు. కొన్ని కేంద్రాల్లో లింగనిర్ధారణ పరీక్షలు జరిపి అబార్షన్‌లకు పాల్పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. దీంతో జిల్లాలోని పలువురు ఆసుపత్రుల నిర్వాహకులు ఇష్టారీతిగా అబార్షన్లు చేస్తున్నారు. వివాహేతర సంబంధాల వల్ల గర్భం దాల్చిన మహిళలు, ఇతర కారణాల వల్ల పలువురు గర్భిణులు అబార్షన్లకు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. గర్భిణులు ఆరోగ్యపరమైన కారణాల వల్ల తప్పనిపరిస్థితుల్లో

మిగతా 8వ పేజీలో...

తనిఖీ చేస్తున్నాం



జిల్లాలోని స్కానింగ్ కేంద్రాలు, ప్రసవాలు జరిగే ఆసుపత్రులను నిరంతరం తనిఖీ చేస్తున్నాం. మధ్యవర్తులు, ఆర్ఎంపీలు, పీఎంపీలు లింగనిర్ధారణ పరీక్షలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. పోలీసుల సహకారంతో పీసీపీఎన్‌డీటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తున్నాం. తప్పుడు స్కానింగ్ పరీక్షలు చేస్తూ పట్టుబడితే దాని తీవ్రతను బట్టి జరిమానా, జైలు శిక్షలు పడే అవకాశం ఉంది.

జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు



ఎస్బీపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్

భూ భారతితో తొలగనున్న ఇక్కట్లు

» ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

చౌదరిగూడ, జూన్ 3(ఆంధ్రజ్యోతి): రైతుల భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తెచ్చిందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మంగళవారం జిల్లేడ్ చౌదరిగూడ మండలం వనంపల్లి, తూంపల్లి నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ఎమ్మెల్యే పాల్గొని రైతుల సమస్యలు తెలుసుకున్నారు. భూ సమస్యల కోసం ఆఫీసుల చుట్టూ తిరిగి వేసాగిన రైతులకు భూ భారతి చట్టంతో హక్కు రికార్డుల సవరణకు అవకాశం లభించిందన్నారు. భూ సమస్యలున్న రైతుల రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొత్తూర్: భూ భారతితో రైతుల భూ సమస్యలకు విముక్తి లభించనుందని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఎస్బీపల్లి రెవెన్యూ సదసుకు హాజరై మాట్లాడారు. ధరణితో కల్వకుంట్ల కుటుంబం రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు. హామీ ఇచ్చిన మేరకు కొత్త చట్టాన్ని తెచ్చి రైతులకు మేలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, డీటీ జంగయ్య, ఆర్‌ఐ రాంబాబు, నాయకులు ప్రభాక ర్, వెంకటయ్య, మల్లారెడ్డి, హరినాథ్‌రెడ్డి, సత్తయ్య, సురేష్‌గౌడ్ పాల్గొన్నారు.

తిరుపతి వెళ్లాల్సిన స్పైస్‌జెట్ విమానం రద్దు

» ప్రయాణికుల ఆందోళన



శంషాబాద్ రూరల్, జూన్ 2 (ఆంధ్రజ్యోతి): శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి తిరుపతి వెళ్లాల్సిన స్పైస్‌జెట్ విమానం రద్దు కావడంతో ప్రయాణికులు ఆందోళనకు దిగారు. 35 మంది ప్రయాణికులతో మంగళవారం ఉదయం తిరుపతికి వెళ్లాల్సిన స్పైస్‌జెట్ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో శంషాబాద్ ఎయిర్‌పోర్టులోనే ఆగిపోయింది. అయితే ఎలాంటి సమాచారం లేకుండా విమానాన్ని రద్దు చేయడంపై ప్రయాణికులు ఎయిర్‌లైన్స్ అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడంతో మండిపడ్డారు. కొద్దిసేపు తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఎయిర్‌లైన్స్ ఉన్నతాధికారులు వచ్చి విమానంలో సాంకేతిక లోపం ఉండడంతో రద్దు చేశామని చెప్పారు. టికెట్ డబ్బులు వాపస్ ఇస్తామని చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : ఎమ్మెల్యే

ఆమనగల్లు, జూన్3(ఆంధ్రజ్యోతి):మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే కె.నారాయణరెడ్డి అన్నారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాల కార్మికులు మంగళవారం ఎమ్మెల్యేను హైదరాబాద్‌లో కలిశారు. పెండింగ్ వేతనాలు, గుడ్ల బిల్లులను విడుదల చేయాలని, రూ.10వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ ఏరియా కన్వీనర్ పెంటయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీలో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

కనుల పండువగా దోపోత్సవం

» వైభవంగా కొనసాగుతున్న లక్ష్మీవేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు
» భారీగా తరలివచ్చిన భక్తులు





తంగడ్‌పల్లిలో లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఉత్సవాల్లో చెంచులు

చేవెళ్ల, జూన్ 3 (ఆంధ్రజ్యోతి) : చేవెళ్ల మండలం తంగడ్‌పల్లి గ్రామంలో దశావతార సహిత శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళవారం స్వామివారి దోపోత్సవ కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు. దోపోత్సవాన్ని దేవాలయ ప్రాంగణం నుంచి స్వామి మండపం వరకు ఊరేగింపుగా డప్పు చప్పుల వాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలివేలు మంగమ్మ మూలవిరాట్‌ను సైతం మండపం వద్దకు తీసుకు వచ్చి చెంచువారి ఆటపాటల మధ్య స్వామి ఆభరణాలు దోచుకున్నారు. దోపోత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని నలు మూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు నడదూర్ వెంకట రాఘవన్, వెంకట నాదాచార్యులు, శేషాద్రి, వేణుమాధవరావు, రాజగోపాల్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు ఉన్నారు.

మహేశ్వరంలో తిరంగా ర్యాలీ

మహేశ్వరంలో మంగళవారం సాయంత్రం 'జై కిసాన్, జై జవాన్' నినాదంతో తిరంగా ర్యాలీని నిర్వహించారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్‌భూపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున నాయకులు, రైతులు పాల్గొన్నారు. ప్రతీఒక్కరు జాతీయ జెండాను చేతపట్టి సైనికులకు, దేశానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, నాయకులు పాపయ్యగౌడ్, బొక్క నర్సింహ్మారెడ్డి, అనంతయ్యగౌడ్, వీరెందర్‌గౌడ్, యాదీష్, పోతర్ల సుదర్శన్‌యాదవ్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మహేశ్వరం, జూన్ 3(ఆంధ్రజ్యోతి)



తిరంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు, రైతులు



మేడిగడ్డ - శంకర్‌కొండ కత్వ వాగుపై నిర్మాణమైన వంతెన

వంతెనొచ్చే.. వెతలు తీరే!

నెరవేరిన గిరిజనుల దశాబ్దాల కల

మేడిగడ్డ - శంకర్‌కొండ కత్వ వాగుపై పూర్తయిన వంతెన నిర్మాణం
రూ.3.10 కోట్ల వ్యయంతో నిర్మాణం
ప్రారంభోత్సవానికి సిద్ధం
వానాకాలంలో తొలగనున్న గిరిజనుల బాధలు

ఆమనగల్లు, జూన్ 3(ఆంధ్రజ్యోతి): గిరిజనుల దశాబ్దాల కల సాకారం కాబోతుంది. ఏళ్ల కాలంగా వానాకాలంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయి. ఆమనగల్లు మండలం మేడిగడ్డ - శంకర్ కొండ రోడ్డులో కత్వవాగుపై వంతెన నిర్మాణం పనులు పూర్తయ్యాయి. వారం పదిరోజుల్లో వంతెనను ప్రారంభించేందుకు పంచాయతీరాజ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. వాగు మధ్యలో వంతెన నిర్మాణం చేపట్టి రెండు వైపులా రాకపోకలకు ఇబ్బందులు లేకుండా బీటీ నిర్మాణం చేయడంతో సమీప తండాల గిరిజనులు తమ ఇబ్బందులు తొలుగుతాయని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మేడిగడ్డ - శంకర్ కొండ కత్వవాగుపై

మిగతా 8వ పేజీలో...

మైసిగండి ఆలయ దుకాణాల వేలం



వేలంలో ట్రస్టీ సిరోలీపంతూ, ఈవో స్నేహలత

కడ్తాల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మైసిగండి మైసమ్మ ఆలయ ఆవరణలో మంగళవారం పూజాసామగ్రి అమ్ముకొనే దుకాణాలు, శాక్తేయ మొక్కుబడుల రశీదు రుసుం వసూళ్లకు వేలం నిర్వహించారు. ఫౌండర్ ట్రస్టీ రమావత్ సిరోలిపంతూ, ఈవో స్నేహలత, ఎండోమెంట్ అధికారి ప్రవీణ్‌ల సమక్షంలో జరిగిన ఈ వేలంలో ముగ్గురు డిపాజిటర్లు పాల్గొన్నారు. మైసిగండికి చెందిన ఎం.రాజేశ్ రూ.15.68లక్షలకు వేలాన్ని దక్కించుకున్నారు. మొక్కుబడుల రశీదు రుసుం వసూళ్ల వేలాన్ని వాయిదా వేశామని ఈవో తెలిపారు. ఆలయ నిర్వాహకుడు భాస్కర్, అర్చకుడు యాదగిరి, సిబ్బంది కృష్ణ, చంద్రయ్య, రాములు, శ్రీనివాసులు, శ్రీరాములుగౌడ్, అమృనాయక్, గణేశ్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలి

ఆదిభట్ల, జూన్ 3(ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు అన్నారు. మంగళవారం ఆదిభట్లలోని ఓ హోటల్లో ఫెడరేషన్ సమావేశం నిర్వహించారు. జర్నలిస్టులకు ఏళ్లుగా ఇళ్ల స్థలాలు ఇవ్వడం లేదన్నారు. వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు రాయితీ వర్తింపజేయాలని కోరారు. అనంతరం నియోజకవర్గ కమిటీని ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడుగా యాదగిరి, కార్యదర్శిగా జగన్ ఎన్నికయ్యారు. సురేష్, శ్రీశైలం, గణేష్, శ్రీనివాస్, వెంకటేశ్, నాగేష్, శివకుమార్ పాల్గొన్నారు.

సమీకృతం.. అసంపూర్ణం!

మార్కెట్ ఎప్పటికి పూర్తయ్యేనో?
ఇబ్బందుల్లో వ్యాపారులు
నిధుల్లేక నిలిచిన నిర్మాణం



అసంపూర్తిగా నిలిచిపోయిన కొత్తూర్ సమీకృత మార్కెట్

కొత్తూర్, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): కొత్తూర్ మున్సిపాలిటీలోని చిరు వ్యాపారుల కోసం నిర్మిస్తున్న సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం అర్థాంతరంగా ఆగిపోయింది. నిధుల్లేక పనులు నిలిచిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మండల కేంద్రంలోని జేపీ దర్గా రోడ్డు సమీపంలో సమీకృత మార్కెట్ నిర్మాణం కోసం దాదాపు రెండెకరాల స్థలం కేటాయించారు. మార్కెట్ నిర్మాణం కోసం అప్పటి ప్రభుత్వం రెండు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. కానీ నిధులు విడుదల కాలేదు. మూడేళ్ల క్రితం పనులు ప్రారంభం కాగా, పనులు దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ సొంత డబ్బులతో 40శాతం పనులు పూర్తి చేశాడు. ఇంతలో అసెంబ్లీ ఎన్నికలు రావడం, నిధులు విడుదల కాకపోవడంతో మార్కెట్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి. కొత్తూర్ పారిశ్రామిక వాడ కావడంతో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన వేలాది మంది కార్మికులు ఆయా పరిశ్రమల్లో ఉపాధి పొందుతూ కొత్తూర్‌లో

మిగతా 8వ పేజీలో...

వెంటనే పూర్తి చేయాలి



అర్థాంతరంగా నిలిచిపోయిన సమీకృత మార్కెట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలి. మార్కెట్ సౌకర్యం లేక చిరు వ్యాపారులతో పాటు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపి భవన నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి.

మాదారం నర్సింహాగౌడ్, కౌన్సిలర్, కొత్తూర్ మున్సిపాలిటీ

పప్పు ధాన్యాల సాగుపై దృష్టి పెట్టాలి

బషీరాబాద్, జూన్ 03(ఆంధ్రజ్యోతి): పప్పు ధాన్యాల పంటల సాగును పెంపొందించేందుకు రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ద్వారా కంది విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు అధికారులు పి.రామకృష్ణ, డాక్టర్ గౌతమ్ వీర్‌చౌహాన్, డాక్టర్ దిలీప్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని ఎక్మాయి కేంద్ర వ్యవసాయశాఖ, రైతు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో మోడల్ పల్స్ విలేజ్ ప్రాజెక్ట్‌గా ఎంపికైనందున రైతులకు పప్పు ధాన్యాల సాగుపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ, గ్రామ పెద్దలు పట్లోళ్ల శ్రీనివాస్‌రెడ్డి, దుశ్యంత్‌రెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రౌండ్ ఏర్పాటుకు స్థల పరిశీలన

తాండూరు రూరల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం చెంగోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటలు ఆడుకునేందుకు గ్రౌండ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాఠశాల ప్రధాన ద్వారం ఎదుట చిన్నపాటి రాళ్లతోకూడిన గుట్ట ఉండటంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని కాంగ్రెస్ నాయకుడు రాముయాదవ్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డికి విన్నవించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తాండూరు పంచాయతీరాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డీఈ నాగరాజు గుట్టను పరిశీలించారు. గుట్టను తొలగించి ఆట స్థలం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేసి ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు తెలిపారు.

'కేంద్రం ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ'

తాండూరు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం గరీబ్ కల్యాణ్ యోజన పథకం కింద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మూడు నెలల బియ్యాన్ని ఒకేసారి అందజేస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమేశ్ అన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశ్, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షుడు కందనెల్లి సంగమేశ్వర్, ప్రధాన కార్యదర్శి మిట్టి శ్రీనివాస్‌తో కలిసి మంగళవారం తాండూరు పట్టణంలో పలు రేషన్ షాపుల వద్దకు వెళ్లి ప్రజలతో మాట్లాడారు. మోదీ దూరదృష్టితో మూడు నెలల బియ్యం ఒకేసారి సరఫరా చేస్తున్నారన్నారు.

వేపాకులు ధరించి అమ్మకు మొక్కు



తాండూరు రూరల్, జూన్ 3, (ఆంధ్రజ్యోతి): కొత్లాపూర్ రేణుకా ఎల్లమ్మ ఆలయ ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. నాలుగో మంగళవారం కర్ణాటక ప్రాంతం నుంచి తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్శించుకున్నారు. కొంతమంది మహిళా భక్తులు వేప ఆకులతో చీర ధరించి బోనాలతో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు గండజ్యోతి మోస్తూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

భూ భారతితో సమస్యలకు శాశ్వత పరిష్కారం

● గ్రామ రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించిన అధికారులు


షాబాద్: పోలారం రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య


కేశంపేట: బొదునంపల్లిలో ప్రొసీడింగ్స్ అందజేస్తున్న తహసీల్దార్ అజాం అలీ, మాజీ జెడ్పీటీసీ విశాల శ్రవణ్‌రెడ్డి

షాబాద్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): భూ భారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. పోలారం రెవెన్యూ సదస్సులో గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. తహసీల్దార్ అన్వర్, డీటీ మధు పోలారం, బొబ్బిలిగామల్లో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. చిన్నచిన్న సమస్యలపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగకుండా రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ ఏఎంసీ వైస్‌చైర్మన్ కె.చంద్రశేఖర్, డైరెక్టర్ సంజీవరెడ్డి, అశోక్, జనార్దన్‌రెడ్డి, రవీందర్‌నాయక్, మహేందర్‌గౌడ్, లింగం, శ్రీనివాస్‌గౌడ్, సూర్యగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, సుభాష్ రెడ్డి, శేఖర్, మల్లేశ్, కిషోర్, దయాకర్, గౌరీశ్వర్, మాధవరెడ్డి, రఫీక్, శ్రీనివాస్ రెడ్డి, బల్వంతరెడ్డి, అంజయ్య, నర్సింహులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మొయినాబాద్ రూరల్: భూ సమస్యలను పరిశీలించి న్యాయం చేయాలనే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. మేడిపల్లి, నక్కలపల్లి సదస్సుల్లో ఆయన చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ గౌతమ్‌కుమార్‌లతో పాల్గొన్నారు. ఈ రెండు గ్రామాల్లో 119 ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.

కేశంపేట: రెవెన్యూ సదస్సులతో రైతుల భూ సమస్యలు పరిష్కారమవుతాయని మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి అన్నారు. బొదునంపల్లిలో తహసీల్దార్ అజాంఅలీ, లింగంధనలో డీటీ గీత ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు కొనసాగాయి. బొదునంపల్లిలో విశాల పాల్గొన్నారు. రైతులకు విరాసత్ ప్రొసీడింగ్‌లు అందజేశారు. ఆర్‌ఐ నివేదిత, నాయకులు భాస్కర్‌గౌడ్, శ్రీధర్‌రెడ్డి, గిరిధర్, కరుణాకర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నర్సింలు, సుందరయ్య, పర్వతాలు, పాండు, నాగేష్, లింగారెడ్డి, అఖిల్, రాజేందర్‌రెడ్డి, పురుషోత్తం, బాలయ్య, కృష్ణయ్యగౌడ్, సుధాకర్‌రెడ్డి, రాములు, సెక్రటరీ శ్రీశైలం పాల్గొన్నారు.

నందిగామ: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. ఈదులపల్లిలో రైతుల నుంచి ఆయన దరఖాస్తులు స్వీకరించారు. మండల స్థాయి సమస్యలను సత్వరమే తాము పరిష్కరిస్తామని. మిగతావి దరఖాస్తులు స్వీకరించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. 20వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తహసీల్దార్ తెలిపారు.

మహేశ్వరం: భూసమస్యల పరిష్కారానికి భూ భారతి ఉపయోగపడుతుందని టీయూఎఫ్ఐడీసీ చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి అన్నారు. నందుపల్లి, సర్దార్‌నగర్‌లలో రెవెన్యూ సదస్సుల్లో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ధరణి పోర్టల్‌తో పేద రైతుల భూములు అన్యాక్రాంతమయ్యాయన్నారు. నేటి సీఎం, ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ యాదయ్య, తహసీల్దార్ సైదులు, డీటీ నవత, ఆర్ఐ స్వర్ణలత, రైతులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నం: తుర్కగూడ రెవెన్యూ సదస్సులో ఆర్డీవో అనంతరెడ్డి


ఆమనగల్లు: రాంనుంతలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారి


మహేశ్వరం: నందుపల్లి రెవెన్యూ సదస్సులో పాల్గొన్న చల్లా నర్సింహారెడ్డి

ఆమనగల్లు: భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ లలిత అన్నారు. రాంనుంతలలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సోనశ్రీనునాయక్, సరిత పంతూనాయక్, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కడ్తాల్: మక్తమాదారం, న్యామతాపూర్ గ్రామాల్లో తహసీల్దార్ ముంతాజ్, డీటీ ఆదిత్య రైతుల దరఖాస్తులు స్వీకరించారు. మక్తమాదారంలో చెరువుల హద్దులను గుర్తించి ఫెన్సింగ్ వేయాలని బీజేపీ జిల్లా నాయకుడు యాదగిరి, రైతులు వినతిపత్రం ఇచ్చారు. కందుకూరు ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి సదస్సులను పరిశీలించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ వై.గీతనర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ఆర్ఐ రాజిరెడ్డి, సిబ్బంది ప్రవీణ్, హారిక పాల్గొన్నారు.

తలకొండపల్లి: చీపునుంతల, తలకొండపల్లిల్లో తహసీల్దార్ నాగార్జున 35 మంది దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డీటీ సంతోష్, ప్యాక్స్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, రెవెన్యూ సిబ్బంది, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

కందుకూరు: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులని ఏఎంసీ చైర్మన్ కృష్ణానాయక్, నాయకులు ఏనుగు జంగారెడ్డి, బొక్క జంగారెడ్డి అన్నారు. బాచుపల్లి, దెబ్బడగూడల్లో రెవెన్యూ సదస్సుల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కె.పాండురంగారెడ్డి, తహసీల్దార్ కె.గోపాల్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ నెల 21 వరకు గ్రామాల్లో సదస్సులు నిర్వహిస్తారని తెలిపారు. రైతులు భూ సమస్యలపై దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దెబ్బడగూడలో శ్మశానవాటిక లేదని మాజీ సర్పంచ్ డి.జంగయ్య ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. సదస్సుల్లో మాజీ వైస్‌ఎంపీపీ జి.శమంత ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, ఏనుగు శ్రావణి, సులేమాన్, రాణాప్రతాప్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్, ప్రతాప్‌రెడ్డి, కృష్ణ, పాండు, ఎ.మహేందర్, అజీజ్, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, డి.శ్రీధర్, బి.పాండురంగారెడ్డి, పుష్పదర్శన్, రూప్‌చందర్, జి.సురేందర్‌రెడ్డి, ఎ.బాలయ్య, బి.శ్రీనివాస్, నర్సింహ, డీటీ శేఖర్, ఆర్ఐలు పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పార్థసారథి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం నాలుగపల్లి, మధురాపూర్ గ్రామాల్లో సదస్సులు నిర్వహించారు. 25 దరఖాస్తులు రాగా ఆరింటిని అక్కడికక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. డీటీ ఆనంద్‌సింగ్, గ్రామాల నాయకులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం ఆర్డీవో కె.అనంతరెడ్డి తుర్కగూడ రైతు సదస్సులో పాల్గొన్నారు. నూతన ఆర్వోఆర్ చట్టం, భూభారతి చట్టం -2025 ప్రకారం రైతుల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కోర్టు కేసులు మినహాయించి ఏ సమస్యపైనైనా దరఖాస్తు చెప్పుకోవచ్చన్నారు. ముకునూరు, తుర్కగూడల్లో 21 దరఖాస్తులు రాగా ఒకదానికి పరిష్కరించారు. సదస్సుల్లో తహసీల్దార్ సునీతారెడ్డి, డీటీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల: ఆలూర్, మూడిమ్యాల్ రెవెన్యూ సదస్సుల్లో చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ పాల్గొన్నారు. ఆలూర్‌లో 121, ముడిమ్యాల్‌లో 44 దరఖాస్తులు రాగా రెండింటిని పరిష్కరించామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, డీటీ రాజేంద్ర, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: ఏర్వగూడ, గోపులారంలలో రెవిన్యూ సదస్సుల్లో తహసీల్దార్ సురేందర్ దరఖాస్తులు స్వీకరించారు. ఆర్డీవో, తహసీల్దార్ స్థాయిల్లో పరిష్కారమయ్యే 13రకాల సమస్యలను వెంటనే పరిష్కస్తామన్నారు. కార్యక్రమంలో డీటీ బాలకృష్ణారెడ్డి, ఆర్ఐలు తేజ, సుప్రియ పాల్గొన్నారు.

మంచాల: తిప్పాయిగూడ, చీదేడ్ గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఆర్డీవో అనంతరెడ్డి చీదేడ్‌లో సదస్సును తనిఖీ చేశారు. రైతుల అర్జీలపై సత్వర విచారణ చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రసాద్‌రావు, ఎస్ఏ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్ఐలు శ్రీనివాస్, రమేష్, భాస్కర్, నాగరాజు పాల్గొన్నారు.

యాచారం: భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులని తహసీల్దారు అయ్యప్ప అన్నారు. చౌదర్‌పల్లి, మంతన్‌గౌడ్‌లలో సదస్సులు నిర్వహించారు. చౌదర్‌పల్లిలో 14, మంతన్‌గౌడ్‌లో 27 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. సదస్సులకు డీటీ కీర్తిసాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

నందిగామ: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రాజేశ్వర్ తెలిపారు. ఈదులపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ నెల 20తేదీ వరకు సదస్సులు నిర్వహిస్తామన్నారు.

శంషాబాద్ రూరల్: రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవీందర్ దత్తు అన్నారు. ముచ్చింతల్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. నాయకులు శేఖర్‌యాదవ్, అశోక్, రఘు, కృష్ణయ్య, రాకేశ్, పాండుయాదవ్, అధికారులు పాల్గొన్నారు.


బాచుపల్లి సదస్సులో పాల్గొన్న తహసీల్దార్, జంగారెడ్డి, కృష్ణానాయక్


యాచారం: మంతన్ గౌడ్‌లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న తహసీల్దార్


శంకర్‌పల్లి : గోపులారంలో దరఖాస్తులు తీసుకుంటున్న డిప్యూటీ తహసీల్దార్ బాలకృష్ణారెడ్డి



తలకొండపల్లి: చీపునుంతలలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఘనంగా లక్‌పతినాయక్ జన్మదిన వేడుకలు


కేక్‌కట్ చేస్తున్న లక్‌పతినాయక్, వేడుకలో పాల్గొన్న నాయకులు

కడ్తాల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): సేవాలాల్ సేన రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు జర్పుల లక్‌పతినాయక్ జన్మదిన వేడుకలను మంగళవారం కడ్తాలలో నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, గిరిజన సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ యాట గీత, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మనాయక్‌లతో కలిసి లక్‌పతి కేక్‌కట్ చేశారు. వృద్ధులు, రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డిలు లక్‌పతికి వేర్వేరుగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.నర్సింహ, నాయకులు బీచ్యనాయక్, చేగూరి వెంకటేశ్, బాల్‌రాజ్, మోత్యనాయక్, షాబుద్దీన్, ఇమ్రాన్‌బాబా, శ్రీకాంత్‌రెడ్డి, అశోక్ పాల్గొన్నారు.

కడ్తాలలో హరీశ్‌రావు జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న కంబాల పరమేశ్, దశరథ్, వెంకటేశ్, జీఎల్ఎన్ రెడ్డి


హరీశ్‌రావును సన్మానిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

కడ్తాల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావ్ జన్మదిన వేడుకలు కడ్తాలలో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్‌లు కేక్ కట్‌చేసి ప్రజలకు పంచారు. పలు చోట్ల మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయకులు జి.శ్రీనివాస్, చంద్రమౌళి, రమేశ్, సాయిలు, వినోద్, పాండు, రమేశ్, గోపాల్, లాయక్‌అలీ, బాలకృష్ణ, యాదయ్య, అంజి, కృష్ణ, సురేశ్, సాయి, రవి, మహేశ్, లక్ష్మణచారి, కిషన్, శ్రీకాంత్, లక్ష్మయ్య పాల్గొన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జి.వెంకటేశ్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, ఆమనగల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డిలు హరీశ్‌రావుకు హైదరాబాద్‌లో శుభాకాంక్షలు తెలిపారు.

చేవెళ్ల సబ్ రిజిస్ట్రార్‌గా శ్రీనివాస్



చేవెళ్ల, జూన్ 3(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల నూతన సబ్ రిజిస్ట్రార్‌గా ఎ.శ్రీనివాస్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నెల రోజుల పాటు ఇన్‌చార్జి పాలనతో సాగిన కార్యాలయానికి ప్రభుత్వం రెగ్యులర్ సబ్ రిజిస్ట్రార్‌ను నియమించింది. మహబుబ్‌నగర్‌లో ఆడిటర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ చేవెళ్లకు బదిలీపై వచ్చారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు పూర్తి స్థాయి సేవలందించేందుకు కృషిచేస్తానన్నారు. రిజిస్ట్రేషన్‌కు ఒక రోజు ముందే స్లాట్‌బుక్ చేసుకుని కార్యాలయానికి రావాలని కోరారు. కొత్తగా ప్రవేశపెట్టిన స్లాట్ బుకింగ్‌తో సమస్యల్లేకుండా తొందరగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి అవుతోందని సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్ తెలిపారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

చౌదరిగూడ, జూన్ 3(ఆంధ్రజ్యోతి): పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. కొందుర్గులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి ప్రొసీడింగ్‌లను అందజేశారు. డీసీసీబీ నూతన భవన నిర్మాణానికి మహబూబ్‌నగర్ డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి భూమిపూజ చేశారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను విడతల వారీగా మంజూరు చేస్తామని తెలిపారు.

సన్మార్గంతోనే దైవానుగ్రహం


పూజలు నిర్వహిస్తున్న దశరథ్, ఆనంద్, జీఎల్ఎన్‌రెడ్డి

కడ్తాల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మానవాళి పురోగమనానికి, సమాజ శాంతి స్థాపనకు దైవ కార్యక్రమాలు దోహదపడుతాయని లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడుదశరథ్‌నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మైసిగండి మైసమ్మ ఆలయాన్ని మంగళవారం వారు సందర్శించారు. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రమేశ్, మహేశ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణం

తలకొండపల్లి: వెల్జాలలో ఎల్లమ్మ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద రజక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. నాయకులు వెంకటొరెడ్డి, నర్సింహులు, అజీజ్, ఆరిఫ్, వెంకటయ్య, తిరుపతయ్య, బాలస్వామి, శ్రీనివాసు, యాదగిరి, మల్లేశ్, వేణు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో మైసమ్మ పండుగ

కొత్తూర్: కొత్తూర్‌లో మైసమ్మ పండుగను జరుపుకున్నారు. సోమవారం రాత్రి నుంచి ప్రారంభమైన పూజలు మంగళవారం మధ్యాహ్నంతో ముగిశాయి. బోనాలతో వెళ్లి మైసమ్మకు సమర్పించారు.ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.


తలకొండపల్లి: కల్యాణంలో పాల్గొన్న నాయకులు


కొత్తూరు: ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న స్థానికులు

వ్యవసాయంలో సాంకేతికతతో స్థిర ఆదాయం


రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ ఎస్.కె.బాల్

కేశంపేట, జూన్ 3(ఆంధ్రజ్యోతి): వ్యసాయంలో సాంకేతికతతో స్థిర రైతులకు ఆదాయం సమకూరుతుందని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్(ఐసీఏఆర్), సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్(సీఐఆర్‌డీఏ) ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.కె.బాల్ అన్నారు. మంగళవారం ఇప్పలపల్లి రైతు వేదికలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యాక్రమాన్ని నిర్వహించారు. పాపిరెడ్డిగూడ, లింగంధన, ఇప్పలపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక పద్ధతులతో సాగుచేయాలన్నారు. డ్రోన్స్, కృత్రిమ మేథస్సు జోడించి సాగు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ రాయితీలపై వివరించారు. వాతవరణం ఆధారంగా శాస్త్రవేతల సూచనలు పాటించి వ్యవసాయాన్ని లాభదాయకం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ జి.ప్రతిభ, కె.నాగశ్రీ, డి.సుధీర్, డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ ప్రియా, డాక్టర్ భార్గవి, షాద్‌నగర్ ఉద్యానవన శాఖ అధికారి హిమబిందు, ఏఈవో రేణుక, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో పోటీ పడాలి

కడ్తాల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): దాతృత్వం, సేవాభావం వ్యక్తి ప్రతిష్ఠకు దోహదపడతాయని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు సొసైటీ చైర్మన్ గంప వెంకటేశ్ అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల నిర్వాహణలో ప్రతి ఒక్కరు పోటీ పడాలని ఆయన కోరారు. కడ్తాలకు చెందిన నిరుపేద ముసలి నర్సింహ ఇంటి నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.10వేలు, గంప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.5వేలు సమకూర్చారు. మంగళవారం స్థానిక నాయకులతో కలిసి వెంకటేశ్ నగదును నర్సింహకు అందజేశారు. నిరుపేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు కట్టివ్వాలని చేయాలని కోరారు. ట్రస్ట్‌ల సేవలను మరింతగా విస్తరిస్తామని వెంకటేశ్ చెప్పారు. నిరు పేదలను ఆర్థికంగా ఆదుకొని వారి కన్నీటిని తుడవడమే తమ ట్రస్ట్‌ల లక్ష్యం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలెన్నీ ఏళ్లుగా కొనసాగిస్తూ తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని ఆయన తెలిపారు. పేదలకు ఇళ్ల నిర్మాణానికి, నిరుపేద విద్యార్థుల చదువుకు తోడ్పాటునందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేశ్, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, నాయకులు జోగు వీరయ్య, లచ్చిరామ్, గోపాల్, చంద్రమౌళి, రవీందర్‌రెడ్డి, జంగయ్య, యాదయ్య, నర్సింహ, రమేశ్, కృష్ణ, సురేశ్, మహేశ్, దాసు, మహేశ్, సురేశ్, యాదయ్య పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందజేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేశ్


పేదలకు ఇళ్లు దక్కడం లేదు

● సీపీఎం జిల్లా కార్యదర్శి యాదయ్య

యాచారం, జూన్ 3(ఆంధ్రజ్యోతి): రైతులు సాగు చేసుకుంటున్న అసైన్డ్, గైరాన్‌భూములపై రైతులకు హక్కులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య డిమాండ్ చేశారు. మంగళవారం యాచారంలో జరిగిన పార్టీ మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీలింగ్, భూదాన్‌భూముల సమస్యలు తీర్చాలని కోరారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన పట్టా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ఆన్‌లైన్‌లో రైతుల పేర్లు నమోదు చేయాలన్నారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నాయకులు రెండు నాల్కల ధోరణి అవలంబించడం దారుణమన్నారు. రెవన్యూ సదస్సులలో రైతుల నుంచి అందిన ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 14,15 తేదీలలో తమ్మలోనిగూడ గేటు వద్ద పార్టీ జిల్లా రాజకీయ శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పార్టీలకతీతంగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. చింతపట్లలో ఇందిరమ్మ ఇల్లుకోసం దరఖాస్తు చేసుకున్న మంజూరు చేయకపోవడంతోనే అశోక్ ఆత్మహత్య చేసుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. అశోక్ కుటుంబానికి 120 గజాల స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరుచేసి ఆదుకోవాలన్నారు. సమావేశంలో చందూనాయక్, థావ్‌నాయక్, పి.వెంకటయ్య, జగన్, పి.అంజయ్య, భూషణ్, రమేష్, యాదగిరి, శ్రీరాములు, సత్యనారాయణ తదితరులున్నారు.

క్రైం కార్నర్

నకిలీ సర్టిఫికెట్లతో విదేశాలకు పంపుతున్న ఇద్దరి రిమాండ్



నకిలీ సర్టిఫికెట్లను చూపుతున్న ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్

శంషాబాద్ రూరల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లతో విదేశాలకు పంపుతున్న ఇద్దరిని శంషాబాద్ ఎయిర్‌పోర్టు పోలీసులు రిమాండ్‌కు తరలించారు. మంగళవారం వారి నుంచి నకిలీ సర్టిఫికెట్లు, వర్సిటీల స్టాంపులు, సెల్‌ఫోన్‌లు, రూ.10లక్షల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఏసీపీ శ్రీకాంత్‌గౌడ్ వెల్లడించారు.హైదరాబాద్‌లోని హస్తినాపురానికి చెందిన కాతూజు అశోక్ ధనలక్ష్మి ఓవర్సీస్ అబ్రాడ్ స్టడీ, వీసా కన్సల్టెన్సీ నడుపుతున్నారు. అతడికి 2021లో కేరళకు చెందిన నకిలీ డిగ్రీ సర్టిఫికెట్లతో విదేశాలకు పంపే ముఠాతో పరిచయమేర్పడింది. అశోక్ ఒక్కొక్కరి నుంచి రూ.80 వేల నుంచి లక్ష వరకు వసూలు చేసి అందులో రూ.30వేలు కేరళ వ్యక్తికి ఇచ్చేవాడు. నల్గొండ ప్రాంతానికి చెందిన ఫకీరు గోపాల్‌రెడ్డి ఆగస్టు 2021లో అశోక్‌కు రూ.80వేలిచ్చి మధురై కామరాజ్ యూనివర్సిటీ నుంచి బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ నకిలీ సర్టిఫికెట్ తీసుకున్నాడు. దాంతో గోపాల్‌రెడ్డికి అమెరికాలోని వెబ్‌స్టార్ వర్సిటీలో అడ్మిషన్ పొందాడు. రెండేళ్ల కాలేజీ ఫీజు రూ.28వేల డాలర్లు చెల్లించి 15 నెలల క్రితం ఇండియాకు వచ్చాడు. తిరిగి అమెరికా వెళ్లగా డల్లాస్ ఎయిర్‌పోర్టు అధికారులు గోపాల్‌రెడ్డి స్టేటస్‌ను పరిశీలించగా అతడి నకిలీ సర్టిఫికెట్ బండారం బయటపడింది. అశోక్ 2020 నుంచి ఇప్పటి వరకు నకిలీ సర్టిఫికెట్లతో 15మంది విద్యార్థులను పంపినట్లు దర్యాప్తులో తేలింది. అశోక్, గోపాల్‌రెడ్డిలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

సైక్లింగ్‌తో ఆరోగ్యం.. ఆనందం

● నిత్యం అరగంట సైకిల్ తొక్కాలి

● కార్డియాలజిస్టు చందూలాల్ రాథోడ్



షాద్‌నగర్ అర్బన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): రోజూ అరగంట సైకిల్ తొక్కితే ఆరోగ్యంగా, చెలాకీగా ఉంటామని కార్డియాలజిస్టు డాక్టర్ చందూలాల్ రాథోడ్ తెలిపారు. వరల్డ్ సైకిల్ డేను పురష్కరించుకుని మంగళవారం ఆయన సైకిల్ తొక్కి, ఆరోగ్య పరిరక్షణపై సూచనలు చేశారు. నేడు మానవ జీవనశైలి పూర్తిగా మారిందని, చిన్న పనులకు సైతం బైకులు, కార్లను వినియోగిస్తూ, శారీరక వ్యాయామం లేకుండా చేస్తున్నారని గుర్తుచేశారు. శారీరక శ్రమ లేకుంటే ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. గుండెపోటు, మధుమోహం, రక్తపోటు, ఊబకాయం లాంటి జబ్బులు వస్తున్నాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి రోజూ అరగంట సైకిల్లింగ్ చేస్తే కాళ్లకు, గుండెకు వ్యాయామం పెరిగి, ఊపిరితిత్తుల శక్తిపెరుగుతుందని తెలిపారు. సైక్లింగ్ పర్యావరణ పరిరక్షణ కోసం దోహదపడుతుందని అన్నారు. యువత సైతం సైక్లింగ్‌ను విధిగా అలవాటు చేసుకుని ఆరోగ్యంగా జీవనం గడపాలని ఈ సందర్భంగా చందులాల్ ఆకాంక్షించారు.

పాపిరెడ్డిగూడలో వాలీబాల్ పోటీలు

కేశంపేట, జూన్ 3(ఆంధ్రజ్యోతి): పాపిరెడ్డిగూడలో ఏడో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్టు మైత్రి యువజన సంఘం అధ్యక్షుడు దశరథ మంగళవారం తెలిపారు. ఈ నెల 7, 8 తేదీల్లో పోటీలు నిర్వహిస్తామని తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9014072649, 8184841089, 9177796946లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

శంషాబాద్ రూరల్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మండలంలోని పాలమాకుల ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రజనికుమారి మంగళవారం తెలిపారు. తెలుగు, హిందీ టీచర్ల ఖాళీలు ఉండటంతో తాత్కాలిక పద్ధతిన నియామకం చేస్తామన్నారు. అభ్యర్థులు ఈ నెల 10లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.


సివిల్స్ ర్యాంకర్ భరద్వాజ్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

సివిల్స్ ర్యాంకర్‌కు సన్మానం

షాద్‌నగర్ అర్బన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్‌సీ)లో 905వ ర్యాంక్ సాధించిన భరద్వాజ్‌ను బీజేపీ నాయకులు మంగళవారం సన్మానించారు. షాద్‌నగర్‌కు చెందిన రిటైర్డ్ సీడీపీఓ నాగమణి కుమారుడు భరద్వాజ్ యూపీఎస్‌సీలో ర్యాంకు సాధించాడు. బీజేపీ ఆయన ఇంటికి వెళ్లి సన్మానించారు. వారిలో నాయకులు బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, మురళి, కుర్మయ్య, రుషికేశ్, ప్రశాంత్, గణేష్, బాల్‌రాజ్, అనిల్‌కుమార్, శ్రీరాంరెడ్డి ఉన్నారు.

స్వయం ఉపాధితో వృద్ధి సాధించాలి

షాద్‌నగర్ అర్బన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలని షాద్‌నగర్ మునిసిపల్ కమిషనర్ సునీత అన్నారు. మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మంగళవారం మెప్మా మహిళలు కార్యాలయ ఆవరణలో మేళాను నిర్వహించారు. వారు తయారు చేసిన తినుబండారాలను, దుస్తులు, ఇతర వస్తువులను ప్రదర్శించి విక్రయించారు. వీధి కుక్కల నుంచి రక్షణ పొందేలా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ మేనేజర్ నయీం, ఏఈలు సాయికిరణ్, రాయుడు, సాయిబాబ పాల్గొన్నారు.

ఆదిభట్ల: ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మునిసిపల్ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. ఆదిభట్ల 1, 9 వార్డుల్లో తడి, పొడి చెత్త వేరుచేయడంపై అవగాహన కల్పించారు. డీఈ సర్వణ్‌కుమార్, శానిటేషన్ సూపర్‌వైజర్ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, నాయకులు

ఘనంగా తిరంగా ర్యాలీ

చేవెళ్ల, జూన్ 3(ఆంధ్రజ్యోతి): దేశ నాశనం కోరే వారు దేశంలో ఉండే హక్కులేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో మంగళవారం చేవెళ్లలో బీజేపీ తిరంగా ర్యాలీ నిర్వహించింది. ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నంలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యాన్ని దేశమంతా అభినందిస్తోందన్నారు. దేశం ఓడితే ప్రధాని ఓడినట్టు కాదని, మనమందరం ఓడినట్టు అన్నారు. కార్యక్రమంలో చేవెళ్ల, మొయినాబాద్ మున్సిపాల్ అధ్యక్షులు అనంతరెడ్డి, శ్రీకాంత్, చేవెళ్ల, మొయినాబాద్, షాబాద్, శంకర్‌పల్లి మండలాల అధ్యక్షులు మున్నూర్ శ్రీకాంత్, చంద్రశేఖర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, చంద్రకాంత్, నాయకులు పాండురంగారెడ్డి, శ్రీనివాస్‌గుప్తా, శర్వలింగం, శ్రీనివాస్, ఆంజనేయులుగౌడ్, ఇంద్రసేనారెడ్డి, కుమార్‌గౌడ్, శంకర్, కృష్ణగౌడ్, శ్రీకాంత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను కలిసిన ఎంపీ



ఆమనగల్లు, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. క్రమశిక్షణ సంఘం చైర్మన్‌గా నియమించడంతో సీఎంకు కృతజ్ఞతలు తెలిపినట్లు ఎంపీ రవి చెప్పారు.

సాండ్ బజార్‌ను ఏర్పాటు చేయండి

షాద్‌నగర్ అర్బన్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ ప్రాంతంలో సాండ్ బజార్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంగళవారం అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. మైనింగ్, జియాలాజికల్ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంపీ భవేష్‌కుమార్‌లకు వినతి పత్రాలను ఇచ్చారు. భవన, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక కొరత నెలకొందని, దూరం నుంచి తెచ్చే ఇసుకతో వ్యయ భారం అవుతోందన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలోనే సాండ్ బజార్‌ను ఏర్పాటు చేస్తే స్థానికులకు తక్కువ రేటుకు ఇసుక లభిస్తుందన్నారు. సాండ్ బజార్ ఏర్పాటుకు చొరవ తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

దోస్త్ రెండో విడత రిజిస్ట్రేషన్లు షురూ

ఇబ్రహీంపట్నం, జూన్ 3 (ఆంధ్రజ్యోతి): 2025-26 సంవత్సరానికి సంబంధించి ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దోస్త్ రెండవ విడత రిజిస్ట్రేషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ డా.ఎస్.రాధిక తెలిపారు. ఈ నెల 8 వరకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ కళాశాలకు ఆప్షన్ ఇవ్వాలని ఆమె తెలిపారు. ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసి ఇబ్రహీంపట్నం కళాశాలకు కేటాయించబడ్డ విద్యార్థులు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసుకోవాలని సూచించారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగుతున్న ఈ కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్, డెయిరీ సైన్స్ , క్రాప్ ప్రొడక్షన్), బీఎస్సీ (ఫిజికల్ సైన్సెస్) కోర్సులు అందుబాటులో ఉన్నాయని ఆమె చెప్పారు. కాగా ఈనెల 8 వరకు ఆన్‌లైన్‌లో రూ.400 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆప్షన్లు 9వ తేదీ వరకు ఇచ్చేందుకు అవకాశం ఉందని అన్నారు. ఇతర వివరాలకు ఫోన్.9441705076లో సంప్రదించాలని ఆమె తెలిపారు.


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సబితారెడ్డి

గ్రామ దేవతల పూజల్లో ఎమ్మెల్యే

కందుకూరు, జూన్3(ఆంధ్రజ్యోతి): దేవతలు ఎల్లమ్మ, పోచమ్మ దీవెనలు ప్రజలపై ఉండాలని, ప్రజలు సుఖశాంతులతో నివసించాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. మీర్కాన్‌పేటలో ఎల్లమ్మ, పోచమ్మ ఆలయాలను కొత్తగా నిర్మించారు. మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలను జరుపుకుంటున్నారు. మంగళవారం ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు.

కుల వృత్తుల సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కుల వృత్తుల సంక్షేమాన్ని విస్మరించిందని ఎమ్మెల్యే సబిత అన్నారు. బేగరికంచలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కులవృత్తుల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ చంద్రశేఖర్, ఏఎంసీ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, ఎస్.రాజశేఖర్‌రెడ్డి, బి.జ్యోతిచంద్రశేఖర్, జి.గోపాల్ రెడ్డి, డి.గణేష్, రాములు, ఆనంద్, శేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వంతెనొచ్చే.. వెతలు తీరే!

(ఐదో పేజీ తరువాయి)


వంతెనకు ఇరువైపులా నిర్మించిన బీటీ రోడ్డు

వంతెన లేక రాకపోకలకు గిరిజనులు దశాబ్దాల కాలంగా తీవ్ర ఇబ్బందులు పడుతూ వస్తున్నారు. వంతెన లేని కారణంగా బస్సులు రాకపోకలు లేక అత్యవసర పరిస్థితులలో గిరిజనులు వేదనకు లోనయ్యేవారు. వంతెన నిర్మించాలని ఏళ్ల కాలంగా గిరిజనులు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తెచ్చారు. దీంతో ఐదేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద వంతెన నిర్మాణానికి రూ.3.10 కోట్లు మంజూరు చేసింది. నిధులు మంజూరై నెలలు గడిచినా పనులు చేపట్టకపోవడంతో గిరిజనులు మేడిగడ్డ గేటు వద్ద ఆందోళన చేపట్టారు. అనంతరం ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెచ్చారు. 2022 సెప్టెంబర్ 6న వంతెన నిర్మాణ పనులకు అప్పటి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ శంకుస్థాపన చేశారు. కొన్ని నెలల తర్వాత వంతెన నిర్మాణానికి గోతుల వరకు పనులు చేసి నీరు వచ్చిందన్న సాకుతో వదిలేశారు. ఏడాది గడిచినా తిరిగి పనులు ప్రారంభించలేదు. 2023జూన్ 11న కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే వంతెన నిర్మాణం చేపట్టాల్సిన ప్రదేశాన్ని సందర్శించి తీవ్ర అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. పనులు త్వరగా ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు. మూడు నెలల తర్వాత పనులు ప్రారంభించి పిల్లర్ల వరకు నిర్మాణం చేపట్టారు. నిధులు విడుదల కాక, బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్ పనులు అసంపూర్తిగా నిలిపివేశారు. పనులు ముందుకు సాగకపోవడంతో వర్షాలకు వాగు సాగి గిరిజనులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. దీంతో 2024లో స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి చొరవతో తిరిగి పనులు ప్రారంభమయ్యాయి. పనుల నిర్వహణ విషయంలో ఎమ్మెల్యే ప్రత్యేకంగా దృష్టి సారించడంతో ఏడాది లోపు పనులు పూర్తయ్యాయి. డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ అభిషేక్, ఎంపీడీవో కుసుమ మాదురి పర్యవేక్షణలో తుది పనులు కొనసాగుతున్నాయి. వంతెన ప్రారంభానికి అధికారులు చర్యలు చేపట్టారు.

తొలగనున్న ఇబ్బందులు



మేడిగడ్డ - శంకర్ కొండ కత్వాగులో వంతెన నిర్మాణం పూర్తితో గిరిజనుల ఇబ్బందులు తొలగనున్నాయి. ఏళ్ల కాలంగా వంతెన లేక వాగులో రాకపోకలకు ఇబ్బందులు పడుతూ వచ్చాం. వర్షాకాలంలో తరచూ మేడిగడ్డ - శంకర్ కొండల మధ్య రాకపోకలు నిలిచిపోయేది. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవతో పనులు పూర్తి కావడం ఆనందంగా ఉంది.

మండ్లీ రాములు, శంకర్‌కొండ తండా

పది రోజుల్లో ప్రారంభం



ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.3.10 కోట్లతో మేడిగడ్డ - శంకర్‌కొండ రోడ్డులో వంతెన నిర్మాణం పనులు చేపట్టడం జరిగింది. పనులు తుదిదశకు చేరుకున్నాయి. తుది మెరుగులు పూర్తి చేసి వారంపది రోజుల్లో వంతెనను ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. వానాకాలం ప్రారంభంలోపు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా వంతెనను వినియోగంలోకి తెస్తాం.

శ్రీనివాస్ రెడ్డి, పీఆర్ డీఈ, ఆమనగల్లు

కడుపులోనే చిదిమేసి!

(ఐదో పేజీ తరువాయి)

అబార్షన్ చేయించుకుంటే వైద్యాధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ ఈ నిబంధనలను ఎవరూ పట్టించుకోవడం లేదు. ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లలో అప్పుడప్పుడు ఆకస్మిక తనిఖీలు చేపట్టడం, లింగ నిర్ధారణ చేస్తే కేసులు నమోదు చేయడం, అబార్షన్లు చేస్తే నిబంధనల ప్రకారం వ్యవహరించడం వంటివి వైద్యాధికారులు చేపట్టకపోవడం వల్ల అక్రమార్కులు ఆడిందే ఆట.. పాడింది పాటగా తయారైంది. మారుమూల గ్రామాలు, తండాల నుంచి ఆర్ఎంపీలు, పీఎంపీల మధ్యవర్తిత్వంతో చాటుమాటుగా పరీక్షలు చేస్తున్నారు.

ఐదేళ్లలో నాలుగే క్రిమినల్ కేసులు..

జిల్లాలో మొత్తం 989 స్కానింగ్ సెంటర్లు ఉన్నాయి. జిల్లావ్యాప్తంగా ఐదేళ్లుగా నాలుగు క్రిమినల్ కేసులే నమోదైనట్లు తెలుస్తోంది. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మాల్, ఇబ్రహీంపట్నం, అత్తాపూర్, చేవెళ్లలో క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అధికారులు లెక్కలు చెబుతున్నాయి. అలాగే మరో మూడు స్కానింగ్ సెంటర్లను సీజ్ చేశారు. నల్లగండ్ల, తుర్కయంజాల్, తుక్కుగూడ ప్రాంతంలోని స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసి రూ.50 వేలు జరిమానా విధించారు. 52 స్కానింగ్ సెంటర్లకు షోకాజు నోటీసులు జారీ చేశారు. కొన్ని స్కానింగ్ సెంటర్లను సీజ్ చేసినప్పటికీ.. రాజకీయ నేతలు, ప్రజాప్రతినిధుల ప్రోద్బలంతో తిరిగి ఓపెన్ చేసుకున్నారు.

త్వరలో డివిజన్ స్థాయి అవగాహన సమావేశాలు

లింగనిర్ధారణపై అవగాహన కల్పించేందుకు త్వరలోనే డివిజన్ స్థాయిలో ఆశ కార్యకర్తలకు, ఏఎన్ఎం, వైద్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలను నిర్వహించేలా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. గర్భం దాల్చిన తర్వాత అబార్షన్ చేసుకోవడం వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించనున్నారు. పీసీపీఎన్డీటీ చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. భేటీ బచావో.. భేటీ పడావో నినాదంతో కళాజాత రూపంలో గ్రామాల్లో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించేందుకు వ్యాసరచన పోటీలు, నాటికలు, చిత్ర ప్రదర్శనల వంటి కార్యక్రమాలు నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.


ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో స్కానింగ్ సెంటర్‌ను తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

కడుపులోనే పిండాన్ని తొలగింపు.

పూటగడవని పేదలే కాదు.. సంపన్నులు సైతం భ్రూణహత్యలకు పాల్పడుతున్నారు. గర్భస్రావం.. వైద్యపరంగా ప్రమాదకరమైన పరిస్థితి. గర్భం దాల్చిన 20 వారాల తర్వాత గర్భస్రావం (అబార్షన్) చేయడం ప్రాణాలకే ముప్పు. ఈ చర్యలను కఠినతరం చేస్తూ ప్రభుత్వం చట్టం కూడ తీసుకొచ్చింది. ఒక బిడ్డకు జన్మనివ్వాలనేది ప్రతీ స్త్రీకి ఉంటుంది. ఆ కలను సాకారం చేసుకునే క్రమంలో సంతానలేమితో బాధపడే వారి వేదన అంతా ఇంతా కాదు. ఇలాంటి పరిస్థితుల్లో కొందరు కడుపులో ఉన్నది ఆడ బిడ్డని తెలియగానే అబార్షన్ చేయించుకుంటున్నారు. ఆడబిడ్డ పుడితే ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని, పెళ్లి చేసేటప్పుడు కట్నకానుకలు భారం అవుతాయని కడుపులోని పిండాన్ని తొలగించుకుంటున్నారు. ఈ కారణంగా సమాజంలో స్త్రీ పురుషుల నిష్పత్తిలో గణనీయమైన తగ్గుదల కనిపిస్తుందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. భ్రూణహత్యలు వద్దు ఆడపిల్లలను బతకనిద్దాం లింగ నిర్ధారణ చేస్తే చర్యలు తప్పవు అంటూ అవగాన కలిస్తున్నా సమాజంలో మార్పు రావడం లేదని మహిళా సంఘాల నాయకులు పేర్కొంటున్నారు.

వేగంగా తగ్గుతున్న ఆడపిల్లలు

దేశంలో 2011 సంవత్సరంలో జరిగిన జనాబా లెక్కల ప్రకారం బాలికల సంఖ్య అత్యంత వేగంగా తగ్గుతుంది. రంగారెడ్డి జిల్లాలో ఈ నిష్పత్తి ప్రకారం వేయి మంది బాలురలకు 963 బాలికలు ఉన్నట్లు మహిళా శిశుసంక్షేమశాఖ లెక్కలు చెబుతున్నాయి. ఈ నిష్పత్తి ప్రకారం బాలికల ఉనికి, రక్షణ వారి విద్యావకాశాలు మెరుగుపర్చడమే లక్ష్యంగా బేటి పడావో, బేటి బచావో అనే పేరుతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో భాగంగా తగ్గిపోతున్న బాలికల నిష్పత్తిని పెంచి ఆడ పిల్లల జననాల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ముందుకు సాగుతుంది.

నిబంధనలు ఇలా..

కడుపులో పెరుగుతున్న బిడ్డకు ఏమైనా జన్యుపరమైన లోపాలు ఉన్నాయా? శిశువు పెరుగుదల ఎలా ఉంది? అనే అంశాలను తెలుసుకునేందుకు మాత్రమే అల్ట్రాసౌండ్ పరీక్షలు నిర్వహించాలి. కడుపులోని బిడ్డ ఆడో, మగో ఎట్టి పరిస్థితుల్లో వెల్లడించకూడదు. లింగ నిర్ధారణకు సహకరించిన వారికి 3 నెలలు జైలు, రూ.10 వేలు జరిమానా విధిస్తారు. రెండో సారి సైత ఇదే తప్పు చేసిన వారికి ఐదేళ్ల జైలు, రూ. 50 వేల జరిమానా విధించే అవకాశం ఉంది. ఇందులో వైద్యులు దోషులు అని తేలితే వారి లైసెన్స్‌ను మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాకు సిఫారసు చేసి కొన్ని రోజులు రద్దు చేసే అవకాశం ఉంది. గర్భంలోని శిశువుకు లింగ నిర్ధారణ చేయమని కోరిన వారికి మూడేళ్ల జైలు, రూ.50 వేలు జరిమానం విధించే అవకాశం ఉంది. ఇప్పటికైన అధికారులు దృష్టి సారించి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న లింగ నిర్ధారణ పరీక్షలు, అబార్షన్లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

సమీకృతం.. అసంపూర్ణం!

(ఐదో పేజీ తరువాయి)

నివాసం ఉంటున్నారు. ఇక్కడ మార్కెట్ సముదాయం లేకపోవడంతో స్థానిక చిరు వ్యాపారులు ఫుట్‌పాత్‌లపై వ్యాపారం సాగిస్తున్నారు. పాత గ్రామ పంచాయతీ రోడ్డులో అటు, ఇటు చిరు వ్యాపారులు తమ వ్యాపారాలను నిర్వహిస్తుండడంతో ఆ ప్రాంతం ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రజలతో రద్దీగా ఉంటుంది. దాంతో అటుగా వెళ్లాలంటేనే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాగే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు చిరు వ్యాపారాలను రోడ్లపై పెట్టొద్దని ఆదేశిస్తుండడంతో వ్యాపారులు తమ జీవన పాధి కోల్పోవాల్సి వస్తుంది. నాన్‌వెజ్ వ్యాపారులు తమ వ్యాపారాలను రోడ్డు పక్కనే నిర్వహిస్తుండడంతో దుర్గంధం, దుర్వాసన వెదజల్లుతుంది. రోడ్డుపై దుమ్ము, ధూళితో వ్యాపారులు అవస్థ పడుతున్నారు. సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేస్తే చిరు వ్యాపారులు తమ వ్యాపారాన్ని సాఫీగా నిర్వహించుకునే వీలుంటుంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు చొరవ చూపి మార్కెట్ భవన నిర్మాణం పూర్తిచేయించాలని ప్రజలు కోరుతున్నారు.

నిధులు విడుదల కాగానే పూర్తి చేస్తాం



నిధులు విడుదల కాగానే సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయిస్తాం. నిధులు విడుదల కోసం ఉన్నతాధికారులకు నివేదించాం. నిధులు రాగానే భవన నిర్మాణం పూర్తి చేసి వ్యాపారులకు కేటాయిస్తాం.

బాలాజీ, మున్సిపల్ కమిషనర్, కొత్తూర్ మున్సిపాలిటీ

నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడి


రైతులకు విత్తనాలను అందజేస్తున్న శాస్త్రవేత్త నరేందర్‌రెడ్డి, ఏవో వెంకటేశం

షాబాద్, జూన్ 3(ఆంధ్రజ్యోతి): రైతులు నాణ్యమైన విత్తనాలు విత్తి మంచి దిగుబడి సాధించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ కీటకశాస్త్ర విభాగ ప్రొఫెసర్ నరేందర్‌రెడ్డి, ఏవో వెంకటేశం అన్నారు. మంగళవారం షాబాద్ రైతు వేదికలో రైతులకు వరి, జొన్న విత్తనాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ గుర్తింపుపొందిన కంపెనీల విత్తనాలే వేయాలన్నారు. రాయితీపై వరి కేఎస్ఎం-1638 రకం 30కిట్లు, పాలెంపచ్చజొన్న-1 రకం 15కిట్లు మంజూరైనట్లు తెలిపారు. ఒక్కో గ్రామం నుంచి ముగ్గురు రైతులకు విత్తనాలను ఇస్తామన్నారు. ఈ విత్తనాలతో వచ్చిన పంటను మిగతా రైతులకు సరఫరా చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు రాజేశ్వరీ, కిరణ్మయి, లిఖిత, గీతా, రైతులు చంద్రారెడ్డి, చంద్రబాబు, బందయ్య, నర్సింహులు, మల్లయ్య, మాణిక్యరెడ్డి, వివిధ గ్రామాల అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

కొత్తూర్: ఇన్ముల్‌నర్వ, తిమ్మాపూర్ గ్రామాల రైతు వేదికల్లో 'నాణ్యమైన విత్తనం-రైతు నేస్తం' కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త కేపీ.వాణి రైతులకు పచ్చజొన్న, వరి విత్తనాలు అందజేసి సూచనలు చేశారు. ఏవో గోపాల్, ఏఈవోలు దీపిక, సుమలత, రైతులు పాల్గొన్నారు.

కేశంపేట: జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ప్రధాన శాస్త్రవేత్త శ్రీదేవి అల్వాల రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ 'నాణ్యమైన విత్తనం- రైతన్నకు నేస్తం' కార్యక్రమంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. పంట ఎక్కువ దిగుబడి రావాలన్నా. పెట్టుబడి ఖర్చు తగ్గాలన్నా మేలు రకం విత్తనాలు వేసుకోవాలన్నారు. నాణ్యమైన విత్తనం వేస్తే 10 నుంచి 15శాతం దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. ఎంపిక చేసిన రైతులకు విత్తనోత్పత్తి సీడ్ అందించారు. ఏవో శిరీష, ఏఈవోలు వినయ్, నిఖిల్, సుధ, ప్రశాంత్, రైతులు సురేష్‌రెడ్డి, మధు, మల్లేష్, ఆనంద్, రాములు, దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి: శాస్త్రవేత్త ప్రీతి మోకిల రైతువేదిక వద్ద రైతులకు కేఎస్ఎమ్-1638 వరి విత్తనాలను అందజేశారు. ఈ విత్తనాలను 2-3సంవత్సరాలు వాడుకోవచ్చని చెప్పారు. సాంకేతికతను రైతులకు వివరించడమే ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సురేష్‌బాబు, ఏవో సురేష్‌బాబు, మోకిల ప్యాక్స్ చైర్మన్ గోపాల్, ఏఈవోలు రామకృష్ణారెడ్డి, మొయినుద్దీన్, మనీష, రేణుక పాల్గొన్నారు.

కడ్తాల్: విత్తన స్వయం సమృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మేలు రకం విత్తనాలు పంపిణీ చేస్తోందని ఆమనగల్లు మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ అన్నారు. కడ్తాల రైతు వేదికలో రైతులకు వరి సీడ్ విత్తనాల పంపిణీ చేశారు. కార్యక్రమానికి వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, ఏడీఏ శోభారాణి హాజరయ్యారు. ఏవో శ్రీలత అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. గీత మాట్లాడుతూ.. సేంద్రియ ఎరువుల వినియోగం, ఆరుతడి పంటల సాగు లాభదాయకమన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ ప్రసూ న, నాయకులు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, చేగూరి వెంకటేశ్, నరేశ్‌నాయక్, నర్సింహ, హన్మనాయక్, బిచ్యా, జంగారెడ్డి, షాబుద్దీన్, ఇమ్రాన్‌బాబ, యాదయ్య, లక్‌పతినాయక్, ఏఈఓలు అభినవ్‌రెడ్డి, కశ్యప్, అనూష, శ్రీకాంత్, అశోక్ పాల్గొన్నారు.

తలకొండపల్లి: మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు విత్తనాల పంపిణీ చేశారు. 35మంది రైతులకు వరి విత్తనాలను ప్యాక్స్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు అంజయ్య, అజీమ్, సురేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి అందజేశారు. రైతులే విత్తన ఉత్పత్తి దారులుగా మారాలని వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్త రాజేశ్వర్ నాయక్ కోరారు. కార్యక్రమంలో ఏవో రేణుకచక్రవరి, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

యాచారం : రైతులే వరి విత్తనాల తయారీకి ప్రభుత్వం కేఎస్ఎం-1638 రకం వరి విత్తనాలను అందజేస్తోందని ఏవో రవినాథ్ చెప్పారు. యాచారం రైతు వేదికలో విత్తనాలందజేసి మాట్లాడారు. ఈ వరి విత్తనాలను ఎంపిక చేసిన రైతులకే ఇస్తున్నట్లు చెప్పారు. వీటితో వచ్చిన పంటను ఆహారం కోసం వాడొద్దని, వంగడం తయారీకే వీటిని ఇస్తున్నట్లు, పంట పండిన తరువాత తోటి రైతులకు విత్తనాలను అమ్మాలని సూచించారు. ఈ విత్తనం 10కిలోల బస్తా రూ.550 కాగా రైతులకు రూ.50కే ఇస్తున్నట్లు తెలిపారు.

కందుకూరు: కందుకూరు రైతు వేదికలో వ్యవసాయ విశ్వ విద్యాలయ ప్రొఫెసర్ విద్యాసాగర్ రైతులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలను సరఫరానే తమ యూనివర్సిటీ బాధ్యత అన్నారు. ఈ సారి వరి, మొక్కజొన్న, నువ్వులు, పప్పుదినుల ఫౌండేషన్ సీడ్‌ను ప్రతీ రెవెన్యూ గ్రామంలో ముగ్గురు రైతులకు ఇస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 72మందికి ఫౌండేషన్ సీడ్ కిట్లు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో ఏవో లావణ్య, ఏఈవోలు రాఘవేంద్రచారి, రాజు, నర్మదపాటిల్, శ్రీహరి, సైముద్దీన్, రైతులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్: ఇన్‌చార్జి ఏడీఏ నిషాంత్‌కుమార్ వెలిజర్ల రైతు వేదికలో సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఒకసారి పరిశోధన కేంద్రం నుంచి సేకరించిన విత్తనాన్ని 2 నుంచి 3ఏళ్ల విత్తుకోవచ్చన్నారు. 108 మంది రైతులకు కేఎస్ఎం1638 రకం వరి విత్తనాలందించారు. కార్యక్రమంలో ఏఈఓలు తేజ్‌కుమార్, గోవర్ధన్, ప్రణీత, రాంబాబు, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల: నాణ్యమైన వరి విత్తనాలే వేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త సమీర్ సూచించారు. మాడ్గుల రైతు వేదికలో విత్తనాలు పంపిణీ చేశారు. ఇది ఫౌండేషన్ సీడ్ అని, పంట తరువాత తోటి రైతులకు ఈ విత్తనాలు అందజేయాలని సూచించారు. ఏవో అరుణ కుమారి, ఏఈవోలు జ్యోత్స్న, రాకేశ్, ప్రియాంక, ప్రవీణ్, రైతులు పాల్గొన్నారు.


ఉప్పరిగూడ మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి

చౌదరిగూడ: జిల్లేడ్ చౌదరిగూడ రైతు వేదికలో వ్యవసాయ విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లు అరుణ జ్యోతి, శ్రీధర్ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ విత్తనాలు విత్తనోత్పత్తికి ఉపయోగపడతాయని, వీటిని భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. ఈ పంట కాలపరిమితి 125 రోజులన్నారు. కార్యక్రమంలో ఏవోలు రాజేందర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, నాయకులు రాజు, వెంకట్‌నర్సింహారెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, రవి, రాజేష్, వెంకట్‌రాములు, ఏఈవోలు గౌరిప్రియ, సోనిశ్రీ, స్వాతి, వాసవి, లక్ష్మీకాంత్, రమణ, నిఖిల్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం: నాణ్యమైన వరి విత్తనాలు వాడి అధిక దిగుబడులు పొందాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈఈఐ డైరెక్టర్ డా.జగన్‌మోహన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి బి.నర్సింహారావు తెలిపారు. తుర్కగూడ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో వారు రైతులకు తగు సూచనలు చేశారు. జీవన ఎరువులు వాడాలని, విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. కేఎస్ఎం-1638 వరి విత్తనాలను రైతులకు అందజేశారు. ఏడీఏ ఎం.సుజాత, ఏవో ఎం.విద్యాధరి, ఏఈవోలు శ్రావణ్‌కుమార్, సృజనలు పాల్గొన్నారు.


కొత్తూర్: : రైతులకు విత్తనాలు అందజేస్తున్న శాస్త్రవేత్తలు, అధికారులు


యాచారం రైతు వేదికలో రైతులకు వరి విత్తనాలు పంపిణీ చేస్తున్న రవినాథ్


శంకర్‌పల్లి: విత్తనాలతో రైతులు